
సాక్షి చిత్తూరు

శుక్రవారం । 21 । ఏప్రిల్ । 2023



చింత చిగురు కోతకొచ్చిందో!

పలమనేరు: జిల్లాలో ఆకురాలిన చింతచెట్లు ప్రస్తుతం చిగురించాయి. ఈ సీజన్‌వస్తే పలువురు చింత చిగురు చారును లొట్టలేసుకుని తినడం ఆనవాయితీగా వస్తోంది. - 8లో



పీఎస్ఎల్‌వీ సీ55 అనుసంధానమిలా

షార్‌లోని మొదటి ప్రయోగవేదిక నుంచి శనివారం పీఎస్ఎల్‌వీ సీ55 ఉపగ్రహ వాహకనౌకను ప్రయోగించేందుకు శాస్త్రవేత్తలు రాకెట్ అనుసంధానం పనులు పూర్తిచేశారు. - 10లో

	గరిష్టం	కనిష్టం
చిత్తూరు	39	26
తిరుపతి	41	27
తిరుమల	36	23
గూడూరు	41	28
నగరి	42	27



న్యూస్‌రీల్

సీఎం దృష్టికి ఉద్యోగుల సమస్యలు



సీఎంను కలిసిన ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, పీఆర్‌టీయూ సంఘ నేతలు

చిత్తూరు కలెక్టరేట్ : ఉద్యోగుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లినట్టు పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు గిరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, పీఆర్‌టీయూ సంఘాల తరుపున గురువారం విజయవాడలో సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని కలిసినట్లు చెప్పారు. పెండింగ్ డీఏల విడుదలకు ఈ నెలలో ఉత్తర్వులు, ఉద్యోగుల సాధారణ బదిలీలకు అనుమతించాలని కోరగా మేలో ఉద్యోగుల బదిలీలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు బదిలీల్లో అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పట్ల సీఎం సానుకూలంగా స్పందించారని వెల్లడించారు.


మాజీ సైనికులకు ఇళ్ల స్థలాలు

చిత్తూరు కలెక్టరేట్ : మాజీ సైనికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాలు పంపిణీ చేయనున్నట్లు జిల్లా సైనిక సంక్షేమశాఖ అధికారి విజయశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలోని మాజీ సైనికులు, వితంతు మాజీ సైనికులకు 175 చదరపు గజముల ఇళ్ల స్థలాలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు వ్యక్తిగతంగా గాని, గ్రూపుగా గాని ఏర్పడి అందుబాటులో ఉన్న భూమి వివరాలు ఈ నెల 24వ తేదీలోపు అందజేయాలని చెప్పారు. ఇతర సందేహాలకు చిత్తూరు జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

మూల్యాంకన రేట్లు పెంపుపై హర్షం

చిత్తూరు కలెక్టరేట్ : పదో తరగతి మూల్యాంకన రేట్ల పెంపు పై టీచర్లు, ఉపాధ్యాయ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు. పదో తరగతి మూల్యాంకనంలో పాల్గొనే అధికారులు, టీచర్లు, సిబ్బందికి మూల్యాంకన రేట్లను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ ఉత్తర్వులలో మూల్యాంకనంలో విధులు నిర్వహించే ఉద్యోగుల కేడర్‌ల వారీగా రేట్లను పరిగణించింది. ఆ మేరకు రేట్ల పెంపుపై పీఆర్‌టీయూ, ఆపస్, యూటీఎఫ్ నాయకులు ప్రకాష్ రెడ్డి, స్వామికణ్ణన్, బాలాజీ, జీవీ రమణ, వినాయకం తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

డీఐజీని కలిసిన ఎస్పీ



డీఐజీతో ఎస్పీ రిశాంత్‌రెడ్డి

చిత్తూరు అర్బన్: అనంతపురం రేంజ్ డీఐజీగా నూతన బాధ్యతలు చేపట్టిన అమ్మిరెడ్డిని గురువారం ఎస్పీ రిశాంత్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం జిల్లా పరిస్థితులపై కాసేపు చర్చించినట్లు ఎస్పీ పేర్కొన్నారు.

ఉపాధి అవకాశాలపై దృష్టి



మాట్లాడుతున్న కలెక్టర్ షణ్మోహన్

చిత్తూరు కలెక్టరేట్ : ఉపాధి అవకాశాలపై దృష్టి పెట్టాలని కలెక్టర్ సగిలి షణ్మోహన్ సిబ్బందిని ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పలు శాఖల అధికారులతో ఆయన సమావేశమయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ఐటీఐ, డిగ్రీ కోర్సులు పూర్తిచేసిన మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలన్నారు. టైలరింగ్, బ్యూటీపార్లర్ కోర్సులను పకడ్బందీగా నిర్వహించాలని చెప్పారు. అనంతరం పలు అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో డీఆర్డీఏ పీడీ తులసి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, నెహ్రూ యువ కేంద్రం కో–ఆర్డినేటర్ ప్రదీప్‌కుమార్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ కో–ఆర్డినేటర్ గుణశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

మామిడి పోకుండా!

జిల్లాలోని ఖరీఫ్ ఉద్యాన పంటల్లో మామిడిదే అగ్రస్థానం. పంట దిగుబడి నాణ్యంగా ఉంటేనే రైతుకు ఆదాయం. ఇందులో భాగంగానే మామిడి పండ్ల రక్షణ కోసం ఫ్రూట్ కవర్లను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. కీటకాలు, పురుగులు ఆశించకుండా జాగ్రత్తలు తీసుకుంది. బయట మార్కెట్‌లో ఒక్కో ఫ్రూట్ కవర్ ధర రూ.2.5 ఉండగా రైతు భరోసా కేంద్రాల్లో సబ్సిడీ ద్వారా రూపాయికే రైతులకు అందుబాటులోకి తెచ్చింది. దీనిపై జిల్లా వ్యాప్తంగా సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

- మామిడి పండ్ల నాణ్యత, రక్షణకు ఫ్రూట్ కవర్లు
- వీటితో నాణ్యమైన దిగుబడి అధికం
- అందుబాటులో 15.3 లక్షల ఫ్రూట్ కవర్లు
- ఫ్రూట్ కవర్ రైతు భరోసా కేంద్రాల్లో రూపాయికే లభ్యం
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు



మామిడి కాయలకు వేసిన ఫ్రూట్‌కవర్లు పరిశీలిస్తున్న ఉద్యానశాఖాధికారులు

సాక్షి, చిత్తూరు: జిల్లాలోని ఉద్యాన పంటల్లో మామిడితే అగ్రస్థానం. ఈ ఖరీఫ్‌లో జిల్లా వ్యాప్తంగా 58 వేల హెక్టార్లలో మామిడి పంట సాగవుతోంది. ఇందులో ఎక్కువగా గుజ్జు పరిశ్రమకు ఉపయోగించే తోతాపూరి రకం సాగులో ఉంది. టేబుల్ వెరైటీస్‌గా పిలవబడే బంగినపల్లి, ఇమామ్ పసంద్, మల్గూబ, రసాలు, మల్లిక వంటి రకాలు సుమారు 40 వేల ఎకరాలలో సాగవుతోంది. గతంలో రసాయనిక ఎరువులు ఎక్కువగా వాడుతున్నారని యూరోపియన్ దేశాల వారు మామిడి ఎగుమతులను తిరస్కరించారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లగా సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించింది. మామిడిలోనూ అధిక దిగుబడులు సాధించేలా చర్యలు చేపట్టింది. తద్వారా విదేశాల నుంచి కూడా ముందస్తు ఆర్డర్లు వస్తున్నాయి.

సబ్సిడీతో రూపాయికే కవర్

మొదటి విడతలో జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం 15.3 లక్షల మ్యాంగో కవర్లు మంజూరు చేసింది. ఇదే కవర్ బయట మార్కెట్‌లో రూ.2.5 వెచ్చించి కొనుగోలు చేయాల్సి వస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం 60 శాతం సబ్సిడీతో రూపాయికే రైతుకు కవర్ మంజూరు చేస్తోంది. ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ఆయా రైతు భరోసా కేంద్రాల్లోనే కవర్లు అందుబాటులోకి తెచ్చింది. వీటిని సక్రమంగా వాడుకుంటే రెండు సార్లు ఉపయోగించవచ్చని యంత్రాంగం సూచిస్తోంది.

నాణ్యమైన దిగుబడి

మామిడిలో పూత దశ నుంచి పిందె.. కాయ దశ వరకు అనేక క్రిమికీటకాలు ఆశిస్తుంటాయి. మామిడి కాయలకు మచ్చతెగులు సోకుతుంటుంది. దీని ద్వారా పంట దిగుబడి దెబ్బతినే ప్రమాదం ఉంది. దీన్ని గుర్తించిన రైతులు మామిడి కాయలకు రక్షణగా కవర్లు కట్టి కాపాడుతున్నారు. వీటి వాడకం వల్ల మామిడి కాయలు వ్యాధి నిరోధక శక్తిని కలిగి ఉంటాయని, లోపలికి ఎటువంటి వ్యాధులు రాకుండా అడ్డుకుంటాయని అధికారులు పేర్కొంటున్నారు. కవర్ లోపల భాగం నలుపు రంగులో ఉండడం వల్ల మామిడికాయకు మంచి ఉష్ణోగ్రత కూడా లభిస్తుంది. దీంతో నాణ్యత గల మామిడి దిగుబడి అవుతుంది. ఆశించిన స్థాయిలో మామిడి ధర ఉంటుంది.

జిల్లా సమాచారం

ఉద్యాన పంటలు	ఎకరాల్లో
మామిడి	58,000
అరటి	1,500
దానిమ్మ	700
బొప్పాయి	400

కవర్‌ను ఎలా ఉపయోగించాలంటే..

ఒక పెద్ద నిమ్మకాయ సైజు వచ్చిన మామిడికాయకు ఈ కవర్‌ను తొడగాలి. ఆపై కాండంకు కవరు మొదటి భాగం వేలాడదీయాలి. ఈ విధంగా చేయడం వల్ల కాయకు ఎటువంటి పురుగులు ఆశించవు. ఇలా దిగుబడి అయిన మామిడి పళ్లకు మార్కెట్లో 40 శాతానికిపైగా అధిక ధర లభిస్తుంది.



ఫ్రూట్ కవర్లతో నిండిపోయిన మామిడి తోట

మంచి లాభదాయకం



మామిడికి ఫ్రూట్ కవర్ వాడకం ఎంతో లాభదాయకం. గతంలో ఈ విధానంలో సాగుచేసిన రైతులకు మంచి ధర లభించింది. అందుకే ఈ ఏడాది మేము కూడా ఈ విధానాన్ని అనుసరించాం. కవర్ల వాడకం వల్ల ఎలాంటి క్రిమిసంహారక మందులు కూడా అవసరం లేదు. నాణ్యమైన పంట దిగుబడి పొందవచ్చు.

– ఈశ్వరబాబు, కొత్తపల్లి, గుడిపాల మండలం

అవగాహన పెరిగింది



అధికారుల సూచనల మేరకు రైతులకు మామిడి కవర్లను సరఫరా చేశాం. క్షేత్రస్థాయిలో ఈ కవర్లను ఏ విధంగా ఉపయోగించాలో అవగాహన కల్పించాం. ఒక రూపాయికే కవర్లు పంపిణీ చేశాం. వీటి వల్ల ఎలాంటి కీటకాలు చేరవు. ఎగుమతులకు ఉపయోగపడే విధంగా మామిడి పంట దిగుబడి చేయవచ్చు.

– అఖిల, వ్యవసాయకార్యదర్శి, చేర్లోపల్లి, చిత్తూరు మండలం

సలహా మండలి తీర్మానంతో..



మామిడిలో టేబుల్ వెరైటీస్‌లో ఎక్కువ భాగం విదేశాలకు ఎగుమతి చేయాల్సి వస్తుంది. వ్యవసాయ సలహా మండలి సమావేశంలో సభ్యులు ఫ్రూట్ కవర్లు కావాలని తీర్మానించారు. ఆమేరకు ప్రభుత్వానికి పంపాము. ప్రభుత్వ అనుమతితో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సబ్సిడీతో కూడిన కవర్లు అందజేస్తున్నాం.

– పి.రామచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, చిత్తూరు జిల్లా

నాణ్యమైన పంట దిగుబడి



జిల్లాలో మొదటి విడతగా 15.3 లక్షల ఫ్రూట్ కవర్లు మంజూరయ్యాయి. వీటి ద్వారా నాణ్యమైన పంట దిగుబడిని పొందవచ్చు. రైతుల ఉత్పత్తి వ్యయాలను తగ్గించవచ్చు. ఇటీవల మామిడిలో భారీ ఎత్తున ఎగుమతులు జరుగుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సారి మామిడి కవర్లు అందుబాటులోకి తెచ్చాం.

– మధుసూదన్‌రెడ్డి, జిల్లా ఉద్యానశాఖ అధికారి చిత్తూరు

మామిడి రైతుకు బాసట



రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతుకు నష్టం వాటిల్ల కూడదని అన్ని చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే సేంద్రియ వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించింది. మామిడిలో రక్షణ చర్యలు ప్రారంభించింది. కవర్లు వాడడం వల్ల ఎటువంటి క్రిమిసంహారక మందులు ఉపయోగించనవసరం లేదు. ఇలాంటి మామిడి కాయలను ఎక్కువగా ఎగుమతి చేయొచ్చు.

– పి.శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్, చిత్తూరు

దుర్బుద్ధితోనే విషపు రాతలు



మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

వెదురుకుప్పం: చంద్రబాబును సీఎం చేయాలన్న దుర్బుద్ధి, దురాలోచనతో ఎల్లోమీడియా నిత్యం ఏదోరకంగా విషపు రాతలు రాస్తూ విషం చిమ్ముతోందని ఉపముఖ్యమంత్రి కే.నారాయణస్వామి ధ్వజమెత్తారు. గురువారం మండలంలోని కొంగారెడ్డిపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ అధికారం చేపట్టిన నాలుగేళ్ల కాలంలోనే ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు గ్రామాల అభివృద్ధికి బాటలు వేసినట్లు తెలిపారు. 40 ఏళ్లుగా టీడీపీ అధికారంలో ఉన్నా పేదలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఇప్పుడు నానాయాగీ చేస్తూ గ్రామాల్లో నాటు సారా కేసుల్లో ముద్దాయిలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. గంగాధరనెల్లూరు నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో తీసుకెళుతున్నాని స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం తన కుటుంబంగా భావించి వారి సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆత్మపరిశీలన చేసుకోవాలని కోరారు. తాను కమీషన్ల కోసం పని చేసే క్యారెక్టర్ కాదని చెప్పారు. పెత్తందార్లకు తాను వ్యతిరేకినని ఆయన స్పష్టం చేశారు.

ఆహ్వానిస్తాం.. హారతులు పడతాం!

- గడపగడపలో మంత్రి ఆర్కే రోజాకు అపూర్వ స్వాగతం



మంత్రి ఆర్కే రోజాకు హారతిపట్టి ఆహ్వానిస్తున్న మహిళ

నగరి : 'మంచి చేస్తే ఆహ్వానిస్తాం.. హారతులు పడతాం' అన్నట్టు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వెళ్లిన మంత్రి ఆర్కే రోజాకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూల దండలేసి.. హారతులు పట్టి ఆత్మీయంగా ఆహ్వానించారు. గురువారం ఆమె మునిసిపల్ పరిధిలోని సత్రవాడ, టీఆర్ కండ్రిగ, బుగ్గకండ్రిగ ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రాంతాల్లో మంత్రికి అపూర్వ స్వాగతం లభించింది. మహిళలు ఆప్యాయంగా హారతులు పట్టి ఆహ్వానించగా, వృద్ధులు 'మీరు, జగనన్న చల్లగా ఉండాలి' అంటూ దీవించారు. గడపగడపకూ వెళ్లి కుటుంబ సభ్యులను పలకరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారుల ద్వారా సమస్యకు పరిష్కారమార్గం చూపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రజలు సంక్షేమ పథకాలతో ఆనందంగా ఉంటే.. చంద్రబాబు పాలనలో సంక్షోభంతో అల్లాడిపోయారన్నారు.

చనిపోయేంత వరకు నా ఓటు వైఎస్సార్‌సీపీకే

'నాకు ఇల్లు కట్టించి ఇచ్చారు. ఆసరా డబ్బులు ఇచ్చారు. చేయూతనందించారు. రోజా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన నేత్రదాన శిబిరంలో ఉచితంగా కంటి ఆపరేషన్ చేశారు. ఇప్పుడు నాకు చూపు బాగుంది. ఏ ప్రభుత్వం ఇంతగా ఆదుకోలేదు. నాకు ఏమేలూ చేయలేదు. నేను చనిపోయేంతవరకు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకే ఓటేస్తా'నని సత్రవాడ దళిత వాడకు చెందిన వృద్ధురాలు సంపూర్ణమ్మ పేర్కొన్నారు. మంత్రి ఆర్కే రోజా ఆమెను పలకరించగా పై విధంగా ఆమె స్పందించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాలన్, కౌన్సిలర్ గాయత్రి, కన్వీనర్ సుభాషిణి, దేశమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షుడు వేణుబాబు, మున్సిపల్ సచివాలయ కన్వీనర్ దయానిధి, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, నాయకులు శశికుమార్, రామకృష్ణ, రమేష్, దినకర్ పాల్గొన్నారు.

పశుసంతతి వృద్ధే లక్ష్యం



రైతులకు బహుమతులు ప్రదానం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

చిత్తూరు రూరల్: పశు సంతతి వృద్ధే లక్ష్యంగా అధికారులు పనిచేస్తున్నట్టు పశుసంవర్ధకశాఖ జేడీ ప్రభాకర్ తెలిపారు. చిత్తూరు మండలం, టి.వేపనపల్లి గ్రామంలో గురువారం సంకరజాతి జెర్సీ పేయదూడల ప్రదర్శనను సర్పంచ్ అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో గోపూజ చేసి ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం పేయదూడలను పరిశీలించి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. అధిక పాలనిచ్చే మేలుజాతి పశుసంతతి అభివృద్ధిలో భాగంగా జెర్సీ సంకరజాతి పశుసంతతి పరిశీలన పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో జిల్లాలో మూడేళ్లుగా అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 15,000 పేయదూడలను నమోదుచేశామని, అందులో 150 అత్యుత్తమ జన్యుసామర్థ్యం కలిగిన సంకరజాతి పెయ్యదూడలను రైతుల నుంచి కొనుగోలు చేసినట్టు వెల్లడించారు. తదనంతరం రైతులకు బహుమతులు ప్రదానం చేశారు. జెడ్పీటీసీ ఎం.ఎస్ బాబునాయుడు, నాయకులు సంపత్, శాఖ ఏడీలు ఆసిఫ్, చంద్రశేఖర్, శివరాజన్, సహాయకులు సురేష్, కొండాలయ్య పాల్గొన్నారు.

కోడెదూడల పెంపకంపై నిర్లక్ష్యం వద్దు



పెయ్యదూడల్ని పరిశీలిస్తున్న జేడీ ప్రభాకర్

గంగాధరనెల్లూరు: కోడెదూడల పెంపకంపై నిర్లక్ష్యం చూపరాదని పశుసంవర్ధకశాఖ జేడీ డాక్టర్ ప్రభాకర్ తెలిపారు. మండలంలోని మేనాటంపల్లి గ్రామంలో గురువారం పేయ దూడల ప్రదర్శన జరిగింది. ఇందులో ఏపుగా ఉన్న దూడలను ఎంపిక చేసి రైతులకు బహుమతుల్ని ప్రదానం చేశారు. అనంతరం జేడీ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న కోడెదూడల్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. కోడె దూడలకు పాలు ఎక్కువగా పట్టిస్తే రైతులకు మంచి ధర వచ్చే అవకాశం ఉందన్నారు. మేలుజాతి పశువుల సంతతి కోసం ఆరోగ్యకరమైన కోడెల వీర్యం అవసరం ఉందన్నారు. మే నుంచి 75 శాతం రాయితీతో పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేస్తున్నట్టు వెల్లడించారు. అనంతరం వేసవిలో పశుపోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను జీడీనెల్లూరు ఏడీ మురళీమోహన్ వివరించారు. బాలగంనపల్లి సర్పంచ్ శేఖర్, పీటీపీ డీడీ డాక్టర్ వాసు, ఏడీ డాక్టర్ ఆసిఫ్, ఏడీ డాక్టర్ చంద్రశేఖర్, పశువైద్యాధికారులు అమర్‌నాథ్, మాధవి, నాగాంజనేయులు, ఉపసర్పంచ్ హేమకు మార్‌రాజు, సూపర్‌వైజర్ శివకుమార్ పాల్గొన్నారు.


మామిడి ఎగుమతి షురూ



ఎగుమతికి సిద్ధం చేసిన పండ్లను పరిశీలిస్తున్న మధుసూదన్‌రెడ్డి

చిత్తూరు అగ్రికల్చర్: జిల్లా నుంచి విదేశాలకు మామిడి ఎగుమతి ప్రారంభమయ్యాయి. ప్రతి ఏటా జిల్లాలో దిగుబడి అయ్యే బెనీషా, హిమామ్ పసంద్, మల్లిక లాంటి టేబుల్ వెరైటీ మామిడి పండ్లను పలు దేశాలకు ఎగుమతి చేస్తుంటారు. దాదాపు రెండు, మూడు నెలలపాటు ఇక్కడి నుంచి విదేశాలకు మామిడిని ఎగుమతి చేస్తారు. అదేతరహాలో ప్రస్తుతం దిగుబడి అయిన మామిడిని 60 టన్నుల మేరకు శుక్రవారం కొరియాకు ఎగుమతి చేయనున్నట్టు ఉద్యానశాఖ డీడీ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు తిరుపతిలోని వీహెచ్‌టీ కేంద్రంలో సిద్ధం చేస్తున్న పండ్లను ఆయన గురువారం పరిశీలించారు. వీటిని చెన్నైకి తరలించి అక్కడి నుంచి విమానం ద్వారా ఎగుమతి చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు.

ఆన్‌లైన్‌లో విద్యుత్ సమస్యల నమోదు



మాట్లాడుతున్న ఈఈ హరి

చిత్తూరు కార్పొరేషన్: ఎస్పీడీసీఎల్ యాప్‌లో విద్యుత్ సమస్యలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ట్రాన్స్‌కో రూరల్ ఈఈ హరి తెలిపారు. గురువారం ఈఈ కార్యాలయంలో డివిజన్‌లోని సబ్‌స్టేషన్లలో పనిచేస్తున్న షిఫ్ట్ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆపరేటర్లు ఎల్‌సీ తీసుకున్నప్పుడు, సబ్‌స్టేషన్‌లో బ్రేకర్స్, వైర్ పరంగా సమస్యలు వచ్చినప్పుడు వాటిని యాప్‌లో నమోదు చేయాలన్నారు. గతంలో సమస్యలుంటే ఏఈ, డీఈలకు చెప్పేవారని, వారు సంబంధిత విభాగ అధికారులకు విషయం తెలియజేసేవారని చెప్పారు. ఇప్పుడు నూతన విధానం వల్ల సమయం ఆదాతోపాటు సమస్య త్వరగా పరిష్కారమవుతుందన్నారు.







ఆరుగురు క్రికెట్ బెట్టింగ్ రాయుళ్ల అరెస్ట్

సాక్షి ఎఫెక్ట్..

పలమనేరు: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో క్రికెట్ బెట్టింగుకు పాల్పడుతున్న ఆరుగురిని పలమనేరు పోలీసులు అరెస్ట్ చేసి వారి నుంచి రూ.5.7 లక్షల నగదు, బెట్టింగ్‌కు వాడిన ఐదు స్మార్ట్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్టు సీఐ చంద్రశేఖర్ గురువారం తెలిపారు. ఈనెల పదిన 'బెట్టింగ్...బెట్టింగ్' శీర్షికన 'సాక్షి' దినపత్రికలో కథనం వెలువడింది. దీనిపై ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక డీఎస్పీ సుధాకర్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. దీనిపై నిఘా ఉంచిన పోలీసులు పట్టణ శివార్లలో బెట్టింగ్ సాగుతోందనే సమాచారంతో దాడులు చేపట్టారు. పలమనేరు మండలం, బేరుపల్లికి చెందిన శివారెడ్డి, అతని స్నేహితులైన బి.రంగనాథ్, గిరిబాబు, హేమంత్, మనోజ్‌కుమార్‌ను స్పాట్‌లో పట్టుకుని వారి సెల్‌ఫోన్లను సీజ్‌చేశారు. అక్కడ బెట్టింగ్ కోసం దాచిన రూ.70 వేలను స్వాధీనం చేసుకున్నారు. వీరికి ఇదే గ్రామానికి చెందిన రాజశేఖర్‌రెడ్డి అలియాస్ రాజ బెట్టింగ్ లింకులు పంపుతూ ఇందులో కీలకమైన వ్యక్తిగా పోలీసుల విచారణలో తేలింది. ఇతను బెంగళూరులో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ అక్కడి క్రికెట్ బుకీలతో సంబంధాలు పెట్టుకొన్నట్టు తెలిసింది. ఇతనిపై నిఘా పెట్టిన పోలీసులు బెంగళూరు నుంచి వచ్చి పట్టణంలోని రంగబాబు వద్ద రాజశేఖర్‌రెడ్డి అలియాస్ రాజాను అరెస్ట్ చేశారు. అతని నుంచి బెట్టింగులకు సంబంధించిన రూ.5 లక్షలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. పట్టుబడిన ఆరుగురు నిందితులను స్థానిక కోర్టులో హాజరుపరిచినట్టు సీఐ పేర్కొన్నారు.

ఫలితాలు రాకనే కాలేజీల దందా

"సార్ మేము కార్పొరేట్ కాలేజీ నుంచి ఫోన్ చేస్తున్నాం. మీ అబ్బాయిని మా కాలేజీలో చేర్పించండి. మీరు ఇప్పుడే రిజిస్టర్ చేయించుకుంటే ఫీజులో 20శాతం తగ్గింపు ఉంటుంది.''

ఇంతలో మరో కార్పొరేట్ కాలేజీ నుంచి ఫోన్.. సార్ మా వద్ద ఏసీ తరగతి గదులు ఉన్నాయి. రూ.2వేలు కట్టి మీపేరు నమోదు చేసుకుంటే సీటు రిజర్వ్ అవుతుంది. లేకపోతే సీటు దొరకడం కష్టం. మీరు ఓకే అంటే మాస్టాఫ్ మీ ఇంటి దగ్గరకు వచ్చి మిగతా వివరాలు చెబుతారు.. ఇది కార్పొరేట్ కళాశాలల పీఆర్‌ఓలు వ్యవహరిస్తున్న తీరు.

- అడ్మిషన్ల కోసం ఆఫర్ల వెల్లువ
- అడ్డగోలు దోపిడీకి రంగం సిద్ధం



గుడిపాల: పదవ తరగతి పరీక్షలు ముగిశాయో లేదో కాలేజీల గోల మొదలైంది. ఫలితాలు ఇంకా విడుదల కాలేదు. ఫలితాలు వచ్చాక ఆ విద్యార్థి ఉత్తీర్ణత అవుతాడో లేదో కూడా తెలియదు. అప్పుడే కళాశాలలు దందా మొదలెట్టేశాయి. విద్యార్థులు చదివిన పాఠశాలల నుంచి తల్లిదండ్రుల ఫోన్ నంబర్లను సేకరించిన కళాశాలల పీఆర్వోలు ముందుగానే డబ్బులు కట్టి కాలేజీలో సీటు రిజర్వ్ చేసుకోవాలని ఫోన్ చేస్తున్నారు. ఇంకొందరేమో ఇప్పుడే సీటు బుక్ చేసుకుంటే ఫీజులో రాయితీలిస్తామంటున్నారు. ఇలా విద్యార్థుల తల్లిదండ్రులను అయోమయానికి గురిచేస్తున్నారు. కార్పొరేట్ కళాశాలల మధ్య తీవ్రమైన పోటీ ఉండడంతో, అప్పుడే విద్యార్థుల కోసం వేట మొదలుపెట్టాయి. ఫలితాలు వచ్చేలోపే సాధ్యమైనంత వరకు అడ్మిషన్లు పూర్తయ్యేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

అడ్మిషన్లు ప్రారంభించేశారు

కార్పొరేట్ కళాశాలలు ముందస్తుగానే అడ్మిషన్లను ప్రారంభించేశారు. అందుకనుగుణంగా తమ సిబ్బందిని ఇప్పటికే విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకు పంపించేశారు. వీరు ఇళ్ల వద్దకు వెళ్లి అప్పుడు విద్యార్థులు డాక్టర్లు, ఇంజినీర్లు అయిపోయినట్లు తల్లిదండ్రులకు కళ్లముందే చూపుతున్నారు. ఈ కళాశాలలో ఎంతో మంది ఎంబీబీఎస్ , ఐఏఎస్, ఐపీఎస్ సాధించారంటూ కరపత్రాలు తీసుకొచ్చి పంచుతున్నారు. ఏదో రకంగా ప్రతి రోజు పది అడ్మిషన్లు చేయించాలని యాజమాన్యాలు సిబ్బందికి టార్గెట్ పెట్టారు. దీంతో కళాశాల సిబ్బంది అడ్మిషన్ల కోసం విద్యార్థుల తల్లిదండ్రులను ముగ్గులోకి దింపుతున్నారు. ఎక్కడో గుంటూరు, తిరుపతి కళాశాలల నుంచి సిబ్బంది వచ్చి విద్యార్థుల ఇళ్ల తలుపు తడుతున్నారు. ఎందుకంటే దూరపుకొండలు నునుపు అన్న చందాన విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఆలోచిస్తారని, దీన్ని వారికి అనుకూలంగా మలుచుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

ఈ దందాను అరికట్టాలి



అశలు రేపే ప్రకటనలతో తల్లిదండ్రులను బురిడీ కొట్టించి తమ కళాశాలల్లో చేర్చుకుంటున్నారు. రకరకాల కోర్సుల పేరు చెప్పి అందరినీ మభ్యపెడుతున్నారు. చేర్చే వరకు ఓమాట..చేర్చిన తరువాత మారోమాట చెబుతుండడంతో తల్లిదండ్రులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ప్రకటనలు చేయకుండా అధికారులు కార్పొరేట్ యంత్రాంగాన్ని అదుపు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

– ధరణీష్‌రెడ్డి, అధ్యక్షుడు, వైఎస్సార్ ఎస్‌యూ

చట్టం అమలుచేయాలి



విద్యాహక్కు చట్టం అమలు చేయకుండా అన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వాల్ని మోసం చేస్తున్నాయి. ఈ విషయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉచితసీట్లు మెరిట్ సాధించిన పేద విద్యార్థులకే ఇవ్వాలి.

– శశి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఏఐఎస్ఎఫ్

నిబంధనలకు పాతర

నిబంధనల ప్రకారం పదవ తరగతి పరీక్షలు విడుదలయ్యాక జూన్‌లో ఇంటర్ అడ్మిషన్లు తీసుకోవాలి. ఇందుకు ఎలాంటి ప్రచారాలు చేయరాదు. విద్యార్థులను అయోమయానికి గురి చేయరాదు. అయితే ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో ఫలితాలు రాకముందే కార్పొరేట్ కళాశాలు సీట్లు బుకింగ్ చేసుకుంటున్నాయి. ఈ సీట్ల బుకింగ్ కోసం స్థానిక పాఠశాలల యాజమాన్యాలకు భారీగా తాయిలాలు ప్రకటించినట్లు తెలుస్తోంది. ఆయా స్కూళ్లలో చదివి పది పాసైన వారిని కార్పొరేట్ కళాశాలలో చేర్పిస్తే రూ.5 వేల నుంచి రూ.10వేల వరకు ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం.

పీఆర్‌ఓలే కీలకం

కార్పొరేట్ కళాశాలలకు అడ్మిషన్లను తీసుకురావడంలో పీఆర్‌ఓలదే కీలకపాత్ర. మంచి పేరున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు, ఆర్‌ఎంపీ డాక్టర్‌లను పీఆర్‌ఓలుగా నియమించారు. స్థానికంగా వారికి ఉన్న పేరు, పలుకుబడిని ఉపయోగించుకొని సీట్లు బుక్‌చేయించుకుంటున్నారు. వీరికి కమీషన్ అందిస్తున్నారు. పీఆర్‌ఓలు తల్లిదండ్రులను మాయమాటలతో బురిడీ కొట్టిస్తున్నారు. వివిధ కారణాలతో పిల్లలు ఇంటికి వస్తే చెల్లించిన ఫీజు తిరిగి ఇవ్వకుడా ముందుగానే పత్రాలపై సంతకాలు తీసుకుంటున్నారు.



చిత్తూరు బులియన్

బంగారం :

24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.61,500
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.5,700

వెండి:

హోల్‌సేల్ ధర (కిలో)	రూ.76,000
రిటైల్ వెండి గ్రాము	రూ.78

కర్ణాటక మద్యం స్వాధీనం



విక్రేతను అరెస్ట్ చూపిస్తున్న అధికారులు

చిత్తూరు అర్బన్: యాదమరి మండలం, మాదిరెడ్డిపల్లిలో ఎస్‌ఈబీ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 80 కర్ణాటక మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. విక్రేతలు జగద, శ్రీరాములు అనే ఇద్దరిని అరెస్ట్ చూపించి రిమాండ్‌కు తరలించారు. కార్యక్రమంలో సీఐ చంద్రశేఖర్, ఎస్‌ఐ మోహన్‌బాబు, సిబ్బంది కష్ణయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పసికందు మృతిపై విచారణకు ఆదేశం

చిత్తూరు రూరల్: చిత్తూరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం పసికందు మృతి చెందిన విషయం విదితమే. తల్లి సమీమ్ ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించారు. గురువారం విచారణ అధికారిగా డాక్టర్ ఉషశ్రీని నియమించారు. అలాగే సిబ్బంది నిర్లక్ష్యంపై నర్సింగ్ సూపరింటెండెంట్ వరలక్ష్మి అక్కడ డ్యూటీలో ఉన్న సిబ్బందిని పిలిపించి వివరాలు సేకరించారు. ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మార్పు రావాలని పదేపదే సూచించారు. గర్భిణీ, బాలింతలు, వారి బంధువుల పట్ల దురుసుతనం పనికిరాదని హెచ్చరించారు.

నగలు, నగదు చోరీ



బీరువాను పరిశీలిస్తున్న ఎస్‌ఐ మల్లికార్జున్‌రెడ్డి

బంగారుపాళెం: మండలంలోని ఊటువంక గ్రామంలో బుధవారం రాత్రి ఓ ఇంట్లో దొంగలు చొరబడి బంగారు నగలు, నగదు దోచుకుపోయినట్లు బాధితుడు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గ్రామానికి చెందిన గిరిబాబు కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసుకుని బంధువుల ఇంటికి వెళ్లారు. గుర్తుతెలియని వ్యక్తులు గిరిబాబు ఇంట్లోకి ప్రవేశించి బీరువా తలుపులు పగులగొట్టి దాచి ఉంచిన 30 గ్రాముల బంగారు నగలు, 10 వేల రూపాయల నగదును దోచుకుపోయారు. గురువారం ఇంట్లో చోరీ జరిగిన విషయాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్‌ఐ మల్లికార్జున్‌రెడ్డి, సిబ్బంది సంఘటా స్థలాన్ని పరిశీలించారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఫీజు కట్టలేదనీ..

పుంగనూరు: ఫీజు కట్టలేదని పరీక్షలు రాయనియ్యకుండా ఇంపల్స్ స్కూల్ యాజమాన్యం అడ్డుకున్న ఘటన స్థానికంగా గురువారం కలకలం రేపింది. అ మేరకు ఎంఈఓ చంద్రశేఖర్‌రెడ్డి గురువారం సదరు పాఠశాలను తనిఖీ చేశారు. తనిఖీలో విద్యార్థులను ఆఫీసు రూములో కూర్చోబెట్టి పరీక్ష రాయనీయకుండా అడ్డుకున్నట్లు గుర్తించారు. ఈ మేరకు విచారణ జరుపుతున్నామని.. నిజమని తేలితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట దళిత నాయకులు రాజు, కృష్ణప్ప, చెన్నరాయుడు తదితరులు ఉన్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

WANTED
Wanted Teachers for a Reputed School, Nursery to X Class All Subjects, PET, Computer Faculty, Hostel Wardens
Interview on April 22, 23, 24
Indian Fortunes High School
Satyanarayana Puram, Tirupati
92908 98331
70138 81383

WANTED
ఆకృతి లేడీస్ క్లాత్ షోరూం, తిరుపతి నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్, హెల్పర్స్ మరియు సూపర్‌వైజర్స్ కావలెను.
96039 12622
97393 81978

WANTED
Full time cook and Kitchen Helpers
Required for Old Age Home near chandapura, Bangalore
Salary : 12000 to 18000
Free Accomadation and food
Contact
9880855005, 8105464005

STAR Health Insurance
The Health Insurance Specialist
Star Health and Allied Insurance Company Ltd.,
MADANAPALLI
ANANTHAPUR, NANDYALA
WANTED
• BRANCH MANAGERS
Attractive Salary + Incentive + Other Benefits
Experience in the insurance sector will be given preference.
Contact:
94 94 66 44 22
E-mail: praveensingh.r@starhealth.in
Sr.Territery Manager

REQUIREMENT
A leading CHENNAI BASED Diagnostic Company is recruiting
• Sales Executives
• Lab Technician
Attractive Salary & Incentives
For Tirupati, Chittoor
Send your resume to
cvdiagnostics61@gmail.com
9499937015 / 9176637024

చింత చిగురు కోతకొచ్చిందో!

- పలమనేరు రెవెన్యూ డివిజన్‌లో ఎగబడుతున్న జనం
- కోవిడ్ వచ్చాక చింత చిగురుకు పెరిగిన గిరాకీ

పలమనేరు: జిల్లాలోనే చింత చెట్లు ఎక్కువగా పలమనేరు రెవెన్యూ డివిజన్‌లో ఉన్నాయి. ఆకురాలిన చింత చెట్లు ప్రస్తుతం చిగురించాయి. ఈ సీజన్‌వస్తే ఈ ప్రాంతంలోని పలువురు ఇళ్లల్లో చింతచిగురుచారును ల్గొటలేసుకుని తింటుంటారు. దీంతో లేత చిగురుకోసం చింత చెట్లవద్ద జనం కనిపిస్తున్నారు. చింత చెట్లకు ఎటువంటి క్రిమిసంహార మందులు లాంటివి వాడరు. దానికి తోడు చింత చిగురులో సీ విటమిన్ పుష్కలంగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుత కోవిడ్ నేపథ్యంలో జనం చింత చిగురు కోసం చెట్లబాట పట్టారు. పూర్వీకుల కాలం నుంచి ఈ ప్రాంతంలో చింత చిగురు చారుకు బలే క్రేజ్ ఉంది. చిగురులో లేత వంకాయలేసి చారు కాచి దానికి రాగి సంగటితో వడ్డిస్తే అబ్బో.. ఊహిస్తేనే నోట్లో నీళ్లురుతాయి. చింత చిగురు సీజన్ ఇక నెల రోజులు మాత్రమే ఉంటుంది. ఆ తర్వాత చెట్లలోని చిగురు ముదిరిపోతుంది. అందుకే ఈ సీజన్‌లో దొరికే చిగురు కోసం ఈ ప్రాంత వాసులు అంత ఆసక్తిని చూపుతారు. ఎండా కాలంలో బాడీ కూలింగ్ అవడానికి ఇది ఎంతగానో ఉపకరిస్తుంది.



రాగి సంగటితో చింత చిగురు చారు, (ఇన్‌సెట్) తాజా చింతచిగురు



పలమనేరు పట్టణ సమీపంలోని ఓ కార్యాలయం వద్ద చిగురుతో నిండిన చింత చెట్టు

ఆ రుచే వేరబ్బా



ప్రతి సంవత్సరం ఏప్రిల్ నుంచి మే నెలాఖరుదాకా చింత చెట్లలో చిగురు వస్తుంది. ఈ ప్రాంతంలో చింత చిగరు చారును చేస్తారు. గతంలో గ్రామాల్లో ఎక్కువగా చేసుకొనే చిగురు చారు ఇప్పుడు పట్టణాల్లోనూ చేసుకుంటున్నారు. చింత చిగురు చారులోకి రాగిసంగటి వేస్తే భలేగుంటుంది.

– విజయ్ నాయుడు, ముసలిమొడుగు, పలమనేరు మండలం

సీ విటమిన్ పుష్కలం



చింత చిగురులో ఎక్కువగా సీ విటమిట్ ఉంటుంది. ఇది మనిషిలో నష్టపోయిన కణజాలాన్ని సరిచేస్తుంది. శరీరంలో కొల్లాజెన్ నిర్మాణం, ఐరన్ సంగ్రహణ, దెబ్బలు, గాయాలను మాన్పడం చేస్తుంది. ముఖ్యంగా ఎముకలు, దంతాలు గట్టిగా ఉండేలా చేస్తుంది. శరీరంలో యాంటి యాక్సిడెంట్లను బాగా అందిస్తుంది. – డా.యుగంధర్, ప్రభుత్వ వైద్యులు, పలమనేరు

సాక్షి క్లాసిఫైడ్స్

Automobiles

AUTOMOBILES
VEHICLE FOR SALE
■ కండిషన్‌లోని కాలేజీబస్సులు మహేంద్ర మోడల్ 2011-40 సీట్లు, 2012- 30 సీట్లు, 2013 - 40 సీట్లు, అశోక్ లైలాండ్ 3 బస్సులు మోడల్ 2014 -50 సీట్లు అమ్మబడును. సెల్: 83866 96668.

Education

DIRECT FINAL YEAR
■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA, Regular/lateral entry 9381287629

ONE SITTING
■ Direct 10th, Inter one Sitting, B.A. B.Com, B.Sc, BBA, B.Tech, M.A. M.Com. M.Sc, MBA, MCA, Distance Education, Tirupati, 7416478396, 7416478395.

PARAMEDICAL
■ B.Sc Nursing, BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395.

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ . 90/-
Contact
9705444178
951602970

Real Estate

HOUSE FOR SALE
■ తిరుపతిలోని దాసరి మఠం నందు నివాసం ఉండుటకు రెడీగా వున్న 30 అంకణాలు కల్గిన ఇల్లు అమ్మబడును. సంప్రదించండి సెల్: 9393627572.

PLOTS FOR SALE
■ తిరుపతి బైపాస్ నుండి 2K.Mలో దుర్గసముద్రం వద్ద శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కార్పొరేట్ స్కూల్స్, ఎమరాల్డ్, శ్రీ చైతన్య కాలేజీలు, విష్ణుప్రియ విల్లాస్‌కు సమీపాన 100 Feets తారు రోడ్డుకు దగ్గరగా Land Conversation తో Ready for Registration, 100% వాస్తు ప్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 7799412641.
■ 3 లక్షల అరవై వేలకే ఎర్రవందనం చెట్లతో సహా ఫైనల్ అప్రూవ్ కల్గిన ప్లాట్లు తిరుపతి IIT దివ్యా గార్డెన్‌లో డైరెక్ట్ ఓనర్ స్పాట్ రిజిస్ట్రేషన్. 9502774175, 7995992114.
■ గూడూరు చిల్లకూరు బైపాస్ దగ్గరలో 18 అంకణాల ప్లాట్ కేవలం 6,00,000 మాత్రమే. ముందు ఇళ్లు కట్టుకునే వారికి 200 సిమెంటు బస్తాలు ఉచితం. 88399 75344, 78819 42888.

Services

బంగారం కొనబడును
■ బ్యాంక్ మరియు ఫైనాన్స్ కంపెనీలలో కుదువపెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రాము ధర రూ.5800. సంప్ర: 9700312403, 9398394289.

Wanted

■ తిరుపతి పరిసర ప్రాంతాల్లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, లేడీ సెక్యూరిటీగార్డ్స్, లేడీ హౌస్ కీపింగ్ & జెంట్స్ హౌస్ కీపింగ్ కావలెను, Sal: 10,000-14,000, 9160522322, 9615488473.
■ హోటల్ శరవణ భవన్, తిరుపతి (కపిల తీర్థం దగ్గర), TMLబైపాస్ రోడ్డు నందు పని చేయుటకు సప్లయర్స్, స్టాల్ బాయ్స్, డిష్ వాష్ స్టాఫ్ కావలెను, మంచి జీతం+భోజనం, రూం ఫ్రీ, 944027 5999, 0877-7964066.
■ Wanted Front Office Executives, Tele Callers, Business Development Executives, Contact Cell: 99639 00277.
■ మార్కెటింగ్ లీడర్స్, ఇన్సూరెన్స్ (MDRT) లీడర్స్& వాలంటీర్స్‌కు ప్రముఖ సంస్థలో Work from Home (ఇంటి దగ్గర) అవకాశం కలదు. ✆ 9177223100.
■ స్పాట్ జాయినింగ్, చిత్తూరు, తిరుపతి జిల్లాల నందు ప్రముఖ నేషనలైజ్డ్, కార్పొరేట్ బ్యాంక్స్ నందు స్టాఫింగ్ Operators జాబ్స్ కలవు. A: 18 to 35 జీ:13K to 15K ✆ 8297922999
■ Urgently wanted One accountant with 2yr Tally Experience, S:12K, (50) Field Officers (for Marketing) with good communication skills P/F Time, Tirupathi. ✆ 9154355625.
■ తిరుపతిలో ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు వెయిటర్స్ (10000 + రూం + భోజనం వసతి కలదు) కావలెను. ✆ 7794955995, 9949284246
■ Indian Domiestic Cargo Courier Servicesలో వర్క్ చేయుటకు ఆఫీస్ ఎగ్జిక్యూటివ్స్ / సీనియర్ ఎగ్జిక్యూటివ్ / కస్టమర్ సర్వీస్ / Ra MP / సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ కావలెను. Qly: 10th to Degree, Diploma, జీ: 25K to 30K, రూం + భోజనం ఫ్రీ. Age: 19-35yrs. ✆ 96528 37817.

■ Wanted: Asst. Sales Manager - Chittoor, Salary plus Incentive Rs.20000, Sales Executives Palamaner, Kuppam, Pakala, Srikalahasti and Sricity. Salary cum incentive Rs.15000 plus, Vijaya Bharathi Automobiles Pvt. Ltd., TATA Passenger Car Dealer, Tirupati. Cont: 7680900457
■ Wanted Male Process Associates, Qual: Grad/Diploma with Typing 25 NWPM, Contact Cell: 8096730137, careers@pragonline.net
■ జీతం 10వేలు, టెలికాలర్స్ & డ్రైవర్స్ తిరుపతి-తిరుచానూరులో మా రియల్ ఎస్టేట్ ఆఫీస్‌కి పనిచేయుటకు కావలెను. సంప్రదించండి సెల్: 9533752120.
■ తిరుపతి ప్రముఖ Hospital నందు పనిచేయుటకు ఆయాలు, ANM & GNM Sisters కావలెను, అశోక్‌నగర్, తిరుపతి. ✆ 0877-2229766, 08790923382.
■ Wanted Accountant with Experience and Tally Knowledge , Tirupati, Contact Cell: 98490 61633.
■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటి వద్దనే ఉండి ఫిటింగ్ ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000 వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర: 7815811791
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 18K. ఏజెంట్ కమీషన్ 3K. Ph: 9848571888
■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586

గమనిక

అదుపు తప్పి బోల్తా పడ్డ స్కార్పియో

– ఐదేళ్ల బాలుడి మృతి
– 10 మందికి గాయాలు



మృతుడు అంకిత్



బోల్తాపడ్డ స్కార్పియో వాహనం

నగరి : మండలంలోని గుండ్రాజుకుప్పం మలుపు వద్ద స్కార్పియో అదుపుతప్పి బోల్తాపడిన ఘటనలో ఐదేళ్ల బాలుడు మృతిచెందగా, మరో పది గాయపడ్డారు. ఈ ఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. సీఐ శ్రీనివాసంతి తెలిపిన వివరాల మేరకు.. తమిళనాడులోని కృష్ణగిరికి చెందిన శంకరమ్మ, బత్తెమ్మ, ఇంద్ర, యువరాణి, గంగమ్మ, అమరావతి, నాగప్ప, రాము, శ్రీనివాసన్‌తో పాటు నలుగురు చిన్నారులు, డ్రైవర్ జయరాజ్ స్కార్పియో వాహనంలో బుధవారం తిరుమలకు వెళ్లారు. శ్రీవారిని దర్శించుకుని తిరిగి వస్తుండగా నగరి మండలం, గుండ్రాజుకుప్పం మలుపు వద్ద రోడ్డుపై ఎదురుగా వస్తున్న బైక్‌ను తప్పించబోయి స్కార్పియో అదుపుతప్పి రోడ్డుపక్కన బోల్తాకొట్టింది. ఈ ప్రమాదంలో కృష్ణగిరి జిల్లా, తీర్థం గ్రామానికి చెందిన అంకిత్ (5) సంఘటనా స్థలంలోనే మృతిచెందాడు. మరో పది మంది గాయపడ్డారు. పోలీసులు బాలుని మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. గాయపడ్డవారిని తిరుపతి రుయాకు తరలించి.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి మృతి



మృతి చెందిన ప్రభాకర్‌నాయుడు

బంగారుపాళెం: పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి వ్యక్తి చిత్తూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందినట్లు ఏఎస్‌ఐ మల్లప్ప తెలిపారు. మండలంలోని రాగిమానుపెంట పంచాయతీ బీఎల్ కండ్రిగ గ్రామానికి చెందిన ప్రభాకర్ నాయుడు(63) కుటుంబ అవసరాల కోసం అప్పులు చేశాడు. అప్పులు తీర్చలేక మనస్తాపానికి గురై ఈనెల 13వ తేదీ పురుగుల మందు తాగాడు. ఈ విషయాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు ప్రభాకర్‌నాయుడును బంగారుపాళెం ప్రభుత్వాస్పత్రికి, అక్కడి నుంచి చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ ప్రభాకర్‌నాయుడు మృతిచెందారు. కేసు దర్యాప్తులో ఉంది.

అప్పల బాధతో వ్యక్తి ఆత్మహత్య!

యాదమరి: అప్పుల బాధ తట్టుకోలేక ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలో గురువారం విషాదాన్ని నింపింది. ఎస్‌ఐ సుమన్ కథనం మేరకు మండలంలోని 180 మజరా కొత్తపల్లె గ్రామానికి చెందిన మోహన్ ఆచ్చారి(52) గొర్రెలు, పొట్టేళ్లు కొనుగోలు చేసి విక్రయించేవాడు. వ్యాపారంలో నష్టాలు రావడంతో రూ.3 లక్షల వరకు అప్పులపాలయ్యాడు. రుణదాతల వేధింపులు ఎక్కువ కావడంతో ఉదయం ఇంటి నుంచి వెళ్లిన అతను మధ్యాహ్నం వరకు తిరిగి రాలేదు. గ్రామసమీపంలోని మామిడి తోటలో ఓ కొమ్మకు ఉరివేసుకుని తనువు చాలించాడు. మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

పైనుంచి పడి కూలీ మృతి

తిరుపతి క్రైమ్: పెయింటింగ్ పనులు చేస్తున్న ఓ కూలీ ప్రమాదవశాత్తు అకస్మాత్తుగా 30 అడుగుల ఎత్తు నుంచి కింద పడి మృతి చెందిన సంఘటన రాయల్‌నగర్‌లో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. యూనివర్సిటీ పోలీసుల కథనం మేరకు.. కొర్లగుంట జంక్షన్‌లో నివాసం ఉన్న నిర్మల్ (50) పెయింటింగ్ పనులు చేసుకుంటున్న జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఆయన రాయల్ నగర్‌లో ఓ భవనానికి రంగులు వేయడానికి కూలి పనికి వెళ్లాడు. పనులు చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు 30 అడుగుల ఎత్తు నుంచి కింద పడ్డాడు. దీంతో అతడు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే మృతుడి పేరు మాత్రమే స్థానికుల ద్వారా తెలిసిందని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి పోలీసులు తెలిపారు.

Recruitment of Pediatricians to work under NHM/NUHM in Erstwhile Chittoor District

WALK-IN INTERVIEW

It is proposed to recruit Pediatricians / MOs posts to work in various schemes (i.e., SNCUs / RBSK-DEIC/Telemedicine Hub) on Contract basis for a period of one year to work on contract basis for utilization of services for a period of one year under NHM scheme in erstwhile Chittoor District. Interested candidates are requested to attend for the Walk in interview to be conducted from 24.04.2023 onwards from 10.00 AM to 5.00 PM at O/o District Medical & Health Officer, Chittoor. Candidates shall bring their original certificates along with one set of Photostat copies for verification. For any details call: 98499 02381/ 8790543043/7386678558.

Sl. No	Category	Remuneration per month	Qualification
1	Physician (01 post)	Rs. 1,10,000/-	Master's Degree in Medicine at the Institution recognized by the MCI with registration and updated renewal at A.P. Medical Council
2	Pediatricians (05 posts)	Rs. 1,10,000/-	MD/DCH/ DNB in Pediatrics, from any Institution recognized by MCI with registration and updated renewal at A.P. Medical Council
3	Medical Officers (02 posts)	Rs. 53,495/-	MBBS Degree at the institution recognized by the MCI with registration and updated renewal at A.P. Medical Council

Sd/- Dr. G.PRAKASHAM, MBBS, DCH, District Medical & Health Officer, Chittoor.
Sd/- SAGILI SHAN MOHAN, IAS., Collector & District Magistrate, Chittoor.

ఆంధ్రప్రదేశ్ వైద్యవిధాన పరిషత్
O/o మెడికల్ సూపరింటెండెంట్, జిల్లా ప్రధాన వైద్యశాల, చిత్తూరు

కాంట్రాక్టు నియామక ప్రకటన

జిల్లా ప్రధాన వైద్యశాల, చిత్తూరు నందు Drug De Addiction Centre నిర్వహణ కొరకు సైకియాట్రిస్ట్ / మెడికల్ ఆఫీసర్-1, Counsellore / Social Worke/ Psychologist - 03, Ward Boys - 02 పోస్టులకు తాత్కాలిక కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేయుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి. ఆసక్తిగల అభ్యర్థులు నింపిన దరఖాస్తులను సంబంధిత పత్రాలతో నేరుగా లేదా పోస్ట్ ద్వారా O/o Medical Superintendent, Dist. HQRS. Hospital, Chittoor యందు 25.04.2023 సా. 05.00 గంటలలోపు సమర్పించవలెను. సంబంధిత నోటిఫికేషన్ మరియు దరఖాస్తు ఫారాలను www.chittoor.ap.gov.in వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. అభ్యర్థులు దరఖాస్తు రుసుము రూ.500/- డి.డి.రూపంలో Medical Superintendent, Dist. HQRS. Hospital, Chittoor పేరుతో సమర్పించాలి. (జిల్లా కలెక్టర్ చిత్తూరు వారి ఉత్తర్వుల మేరకు)

సం/- మెడికల్ సూపరింటెండెంట్, జిల్లా ప్రధాన వైద్యశాల, చిత్తూరు మరియు కన్వీనర్ సెలక్షన్ కమిటీ, చిత్తూరు